నేడు లోక్ అదాలత్

నాంపల్లి కోర్టులు, జూన్ 7 (నమస్తే తెలంగాణ) : నాంపల్లి కోర్టుల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శని వారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరి ష్కారానికి న్యాయవాదులు సహకరిం చాలని కార్యదర్శి అరుణకుమారి కోరారు. బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులకు నచ్చజెప్పి కేసుల పరి ష్కారానికి దొహదపడాలని అన్నారు. సికింద్రాబాద్, మనోరంజన్, నాంపల్లి కోర్టుల్లోని అన్ని కోర్టులలో ఆమోద యోగ్యమైన కేసులను తొలగించేం దుకు చేయూతనందించాలన్నారు. ఈ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జూన్ 7 : వర్షాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. వనస్థలి పురం డివిజన్ గుంటి జంగయ్యనగర్ కాల నీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్ర వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణా లతో పనులను పూర్తి చేయాలని సూచిం చారు. కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎత్తు పల్లాలు సరిగ్గా చూసుకుని నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు యంజాల సుధాకర్, అధికారులు, రఫీ, ప్రజ్ఞ, రమావత్ రవినా యక్, దశరథ్, బాలకృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నూతన భవనాలు నిర్మించాలి

రామంతాపూర్, జూన్ 7 : శిథిలా వస్థకు చేరిన దవాఖానల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎ స్ఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం హోమియో ఆసుపత్రి పెచ్చులూడిన ఘటనపై వారు ఆందోళన నిర్వహిం చారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రి, ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర మాట్లాడుతూ ఆసుప త్రిలో పెచ్చులూడటంతో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిం చాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలి క వసతులు లేక రోగులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. తక్షణం రూ. 10 లక్షల గ్రాంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

క్రీడాకారులతో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూన్ 7: క్రీడలు దేహదా రుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మాన సికోల్లాసాన్ని కలిగిస్తాయని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సర స్వతినగర్ కాలనీ సమీపంలోని పెద్ద చెరు వులో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వ హించారు. ఆధ్యాత్మిక గురువు మౌలానా బాబా కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ చదు వులో పాటు క్రీడల్లోను రాణించే విధంగా యువతను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, డివిజన్ బీజేపీ మహిళా అధ్యక్షురాలు కవితారెడ్డి, వేమన్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

దళితుల ఇండ్ల స్థలాలు కబ్జాకు యత్నం

కందుకూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బేగంపేట్ దళితులు

కందుకూరు, జూన్ 7 : దళితుల ఇండ్ల స్థలాలను కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ మాదిగ కోరారు. శుక్రవారం కందుకూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపి ఏసీపీకి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బేగంపేట్ గ్రామానికి చెందిన దళి తులు 60 ఏండ్లకు పైగా ఉన్న ఇండ్ల స్థలాల్లో పశువుల కొట్టాలు, షెడ్లులతో పాటు ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ స్థలాలపై కన్నేసిన కొంత మంది ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ సర్పంచ్‌లతో పేప ర్లను రాయించుకొని స్థలాలు తమవని పేర్కొంటూ ఖాళీ చేయాలని దౌర్జన్యం చేస్తు న్నారని తెలిపారు. దళితులను బెదిరిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఫోర్జరి పత్రాలను సృష్టించిన అండేకార్ ఆనంద్ కుటుంబ సభ్యులపై ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముచ్చర్ల నర్సింహ మాదిగ, కొమ్మగాల్ల నర్సింహ మాదిగ, గుల్వి దేవేందర్ మాదిగ,జంగయ్య మాదిగ, భాస్కర్ మాదిగ, గుండ్రపల్లి మహే శ్‌మాదిగ,ప్రభాకర్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి గుర్తింపు తేవాలి

చర్లపల్లి, జూన్ 7 : ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పనిచేసి ఆర్టీసీకి గుర్తింపు తేవాలని సంస్థ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూ టివ్ డైరక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కుషా యిగూడ ఆర్టీసీ డిపోలో శుక్రవారం సికింద్రా బాద్ రీజియన్ స్థాయిలో త్రైమాసికంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 24మంది ఉద్యోగు లకు అవార్డులు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల క్షేమమే ధ్యేయంగా కార్మికులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. ఉద్యోగులు 2017 పీఆర్‌సీ తీసుకున్నందున మరింత భాద్యతతో పనిచేయాలని సూచించారు.

తాగునీటి ప్రెషర్ సమస్యకు చెక్

సైదాబాద్, జూన్ 7 : తాగునీటి ఇబ్బందు లను బూస్టర్ ఏర్పాటుతో పూర్తిస్థాయిలో తొలగించటానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నా మని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం అక్బర్‌బాగ్ డివిజన్ పరి ధిలో తాగునీటి లో ప్రెషర్ తొలగించటానికి రూ. 7.18 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బూస్టర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బ ర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట పట్టన్, దయానంద్‌నగర్, ఆనంద్ నగర్ తదితర పరి సర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి లో ప్రెషర్ సమస్యను శాశ్వతగా పరి ష్కరించటం కోసం బూస్టర్‌ను ఏర్పాటు చేశా మని తెలిపారు. అదే విధంగా పైప్‌లైన్ల డయాను పెంచి కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేశామని, మరి కొన్ని ప్రాంతాల్లో కొత్త లైన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేయాలన్నారు. కాలనీల్లో, బస్తీల్లో అనేక రోజులుగా స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను పూర్తిస్థాయిలో తొలగించామన్నారు. సపోటా బాగ్ బస్తీలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా అవసరమైన ప్రాం తాల్లో కొత్త పైప్‌లైన్ల నిర్మాణాలు, మరమ్మ తులు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరే టర్ సయ్యద్ మినాజుద్దీన్, జలమండలి డీజీఎం షీలారాణి, ఆస్మాన్‌ఘడ్ డీఈ హను మంత్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అక్బర్‌బాగ్‌లో బూస్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి సన్మానం



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి గజమాలతో సన్మానం చేస్తున్న బసిగూడెం జంగారెడ్డి

చంపాపేట, జూన్ 7: ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజా ర్టీతో విజయం సాధించిన ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని శుక్రవారం తన కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి గజ మాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి తెలిపారు. సోమనాథ్‌రెడ్డి, యాదగిరి, జంగ య్యగౌడ్, గోపాల్‌ముదిరాజ్, పాల్గొన్నారు.

వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 7: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ (డీడీఎంఎస్ కోఫేమ్)లో వివిధ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ రమాప్రభ, ప్రిన్సిపాల్ కె. విజయ తెలిపారు. ఈ మేరకు వారు శుక్ర వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఈ కోర్సులను అందించనున్నట్లు చెప్పారు. బీఏ కర్ణాటక సంగీతం (ఫుల్ టైం), ఎంఏ కర్ణాటక సంగీతం (పార్ట్ టైం ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకే షన్) కోర్సులలో చేరేందుకు కేవలం మహిళలే అర్హులని పేర్కొన్నారు. కర్ణాటక వోకల్‌లో ఒక సంవత్సరం బ్రిడ్జి కోర్సు, డెవోషనల్ మ్యూజిక్ (సంకీర్తన)లో ఆరు వారాల సర్టిఫికెట్ కోర్సు, వీణ, వయోలిన్, కీబోర్డ్, ఫ్లూట్‌లలో ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సు, సౌందర్య లహరి, ఆర్‌జే, వాయిస్ ఓవర్, యాక్టింగ్, యాంకరింగ్, న్యూస్ రీడింగ్, రిపోర్టింగ్, ఎడిటింగ్, డబ్బింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో సర్టిఫికెట్ కోర్సు, టెక్చర్ ఆర్ట్, రెసిన్ ఆర్ట్, లిప్పన్ ఆర్ట్, క్యాండిల్ మేకింగ్, తంజావూర్ పెయిం టింగ్, కార్టూనింగ్, డాల్స్ మేకింగ్, క్రోచెట్, స్టోరీ టెల్లింగ్ విత్ ఫ్లాష్ కార్డ్స్, బ్యూటీషియన్, హెయిర్ స్టైల్స్, కౌన్సెలింగ్ ఫర్ చిల్డ్రెన్ అవేర్ నెస్ తదితర అంశాల్లో సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అన్ని కోర్సుల్లో చేరేందుకు మహిళలతో పాటు పురుషులు కూడా అర్హులని వివరించారు. ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 944176 8811, 9393949415 నెంబ ర్లలో సంప్రదించాలన్నారు.

నూతన చిహ్నంలో అంబేద్కర్ చిత్రాన్ని పెట్టాలి

తహసీల్దార్ గోపాల్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

కందుకూరు, జూన్ 7 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన చిహ్నంలో అంబేద్క ర్‌తో పాటు పలువురి చిత్రాలను పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు అమ రేందర్, మండల అధ్యక్షుడు భాస్కర్ కోరారు. మండల కేంద్రంలో తహసీల్దార్ గోపాల్‌కు విజ్ఞాపన పత్రం అందజేసిన అనం తరం వారు మాట్లాడుతూ అంబేద్కర్‌తో పాటు సర్వాయి పాపన్న , సమ్మక్క, సార లమ్మ చిత్రాలను కూడా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనలో ఉంచిన ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వభావమని, పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కని పిస్తుందని తెలిపారు. తమ పార్టీ ప్రతిపాదిం చిన చిహ్నాన్ని పెట్టాలని కోరారు. కచ్చితంగా తమ పార్టీ ప్రతిపాదించిన చిహ్నాన్ని ఆమో దించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమానాయక్‌కు నివాళి

ఎల్బీనగర్ , జూన్ 7: సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ అనుబంధంగా ఉన్న వాచ్‌మెన్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దివంగత భీమా నాయక్ సంతాప సభను దిల్‌సుఖ్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాల యంలో నిర్వహించారు. వాచ్‌మెన్‌ల కార్మిక సంఘంలో ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూనే బ్రెయిన్ స్టాక్‌తో మరణించిన భీమానాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్మికుల ఐక్యత కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన భీమా నాయక్ సేవలు ఆదర్శప్రాయమని సీఐటీయూ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిం చిన సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీ నర్ మల్లెపాక వీరయ్య మాట్లాడుతూ కామ్రేడ్ భీమా నాయక్ సహకారంతో వాచ్ మెన్ కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య, మల్లేశ్, చెన్నారం మల్లేశ్, డిజిటల్ స్వామి, బాబన్న అంజన్న , శంకర్, లింగయ్య తదిత రులు పాల్గొన్నారు.

చర్మకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

రామంతాపూర్,జూన్ 7 : చర్మ కారులు పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ రాములు పిలుపు నిచ్చారు. శుక్ర వారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్‌లో దళిత్ ఇండిస్ట్రియల్ సహకారంతో జరిగిన వర్క్ షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. చర్మ కారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందరోజుల కార్యక్రమాన్ని అమలు చేయాల న్నారు. ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేస్తామన్నా రని, వెంటనే అమలు చేయాల న్నారు. కార్యక్రమంలో రామ గుండం థర్మల్ పవర్ కార్పొరేషన్ మాజీ డీజీఎం ఆరెపల్లి రాజేందర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీత ం,చంద్రమౌళి, సారయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే బురద.. బురద

మీర్‌పేట పెద్ద చెరువుకు పోయే రహదారి దుస్థితి

బడంగ్‌పేట, జూన్7: ప్రధాన రహదా రులు కుంటలుగా మారుతున్నాయి. గతంలో ఉన్న పెద్ద పెద్ద మట్టి దిబ్బలను తొలగించి గుంతల మయం చేశారు. మట్టి దిబ్బలు ఉన్నప్పుడు రోడ్డు ఇరుకుగా ఉండేది. మట్టి దిబ్బలను తొలగించిన తర్వాత గుంతల మయం చేశారు. ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. చిన్న వాహనాలు అసలే ఆ రోడ్డు పై ప్రయాణించ లేని దుస్థితి నెల కొన్నది. స్థానికులు ఎన్నిసార్లు మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యా దులు చేసినా పట్టించుకుంట లేరని వాపోతు న్నారు. కమిషనర్, ఏఈలు అందుబాటులో ఉండరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుంతల మయంగా మారిన రోడ్లకు మరమ్మ తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయయం మున్సిపల్ అధికారులకు ఫోన్ చేస్తే అందుబాటులోకి రాలేదు.

ప్రత్యేక బస్సులు

చర్లపల్లి, జూన్ 7 : హైదరాబాద్‌లో జర గనున్న గ్రూప్-1 పరీక్షలకు ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి ఆయా పరీక్షా కేంద్రా లకు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని కుషాయిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్ర కాంత్ పేర్కొన్నారు. శుక్రవారం డిపో కార్యాలయంలో డీఎం మాట్లాడుతూ గ్రూప్- 1 పరీక్ష సందర్భంగా పలు రూట్లలో బస్సులను ఏర్పాటు చేశామ న్నారు.ప్రధానంగా సికింద్రాబాద్, కోఠి, అఫ్జల్‌గంజ్, ఉస్మానియా యూనివర్సిటీ, ఘట్‌కేసర్ తదితర రూట్లలో బస్సులను ఏర్పా టు చేశామని తెలిపారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that Smt A.Vani has lost her father's Original link Document I.e. Regd Sale Deed bearing Doc No: 240 of 1988 dated 8.02.1988 Executed by B.S.Krishna Reddy favoring M.Chenna Keshava Rao relating to H.no 16-10-228 at Old Malakpet Hyderabad on 06-05-2024. On the way from home to xerox centre alkapuri kothapet hyderabad when it was taken for getting photo copy, Despite her best efforts the said original Deed is not traced and hence anybody who traces that original Deed is here by requested to call and handover the same to the undersigned soon and will be suitably rewarded for same.

Sd/- **Y. MANJULA** (ADVOCATE)
H.no. 8-12-97/SG/223SP, Hanuman Nagar Road no -15 BN Reddy Nagar, Ranga Reddy District, Telangana - 500097, 9290140798.

శ్రీత్రివేణి విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ ప్రదానం

సైదాబాద్, జూన్ 7 : పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో పది జీపీఏ సాధించిన విద్యా ర్థులతోపాటు, పాఠశాలలో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్స్, ప్రశంసా పత్రాలను అందజేస్తున్నట్లు శ్రీత్రివేణి పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శని వారం చంపాపేటలోని శ్రీరామ ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 : 30 గంటలకు నిర్వ హించే మెరిట్ స్కాలర్ షిప్స్ ప్రదానోత్సవ కార్యక్రమానికి విద్య నిపుణులు, ఉపన్యాస కులు మోహన్ రావు, సంగీత హాజరై విద్యా ర్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. పది వార్షిక పరీక్షల్లో పదికి పది జీపీఏ గ్రేడ్లను సాధించిన 7మంది విద్యార్థులకు ప్రతి విద్యా ర్థికి 25వేల రూపాయల చొప్పున నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను అంద జేస్తామని, అదే విధంగా ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చే 60 మంది విద్యార్థు లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్ లను అందజేస్తున్నట్లు తెలిపారు. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న అనే కమంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమ తులను, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేస్తున్నా మని తెలిపారు. సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకతను విద్యార్థుల తల్లి దండ్రులకు వివరించి, తమ చిన్నారులను ప్రోత్సహించే అంశాలపై అతిథులు ప్రసంగి స్తారని ఆయన పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చర్లపల్లి, జూన్ 7 : చర్లపల్లి డివి జన్‌లో నెలకొన్న సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ కార్పొరే టర్ బొంతు శ్రీదేవి శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లో వివిధ మతాల వారికి శ్మశానవాటికలు నిర్మించాలని గతం లోనే ప్రతిపాదనలు పంపామని, త్వరగా పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవి ధంగా విద్యుత్ స్తంభాల ఏర్పా టు, హైమాస్ట్ వీధిదీపాల నిర్వహణ మెరుగుపర్చాలని తెలిపారు. డ్రైనే జీల తోపాటు నాలాలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించా లని కమిషనర్‌ను కోరినట్లు ఆమె పేర్కొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలి

ఉప్పల్, జూన్ 7 : అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని నాచారం కార్పొ రేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ శుక్రవారం జోనల్ కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజే శారు. వర్షాకాలంలో వస్తున్నందున నాచారం డిస్టిలింగ్ పనులు చేయలేదని పేర్కొన్నారు. బాబానగర్ ఎస్‌టీపీ నుంచి నల్లచెరువు వరకు ట్రంక్‌లైన్‌పై పలు కాలనీల నుంచి వర్షపునీరు చేరుతుందని, దాంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇందిరానగ ర్‌లో ఉన్న ట్రంక్ లైన్ సిల్ది తొలగింపు ప నులు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు.



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఎగ్జిబిషన్ సెంటర్‌లో హెచ్‌జేఎఫ్ ఎక్స్‌పో ప్రారంభం



ఎక్స్ పోను ప్రారంభిస్తున్న జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ పరిమళ హనా

మాదాపూర్, జూన్ 7: మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా ఆధ్వర్యంలో హెచ్‌జేఎఫ్ (హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ అండ్ జెమ్ ఫెయిర్) ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్, ఐపీఎస్ పరిమళ హనా విచ్చేసి హెచ్‌జెఎంఎ అధ్యక్షుడు మహేందర్ తాయల్, జంట నగరాల జ్యువెలరీ అసోసియేషన్ అధ్య క్షుడు కైలాశ్ చరణ్, తెలంగాణ బులియన్, జెమ్ అండ్ జ్యువెల్లరీ ఫెడరేషన్ అధ్యక్షుడు జగదీష్ పర్వద్ వర్మ, తెలంగాణ పాన్ బ్రోకర్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పరస్మల్ రాంకా, పాట్ మార్కెట్స్ జ్యువెలర్స్ అసోసియేషన్ అశోక్ ఫెర్మల్ జైన్, ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేశ్ ముద్రాస్‌లతో పాటు పలువురితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వంలో ఆభరణాల పాత్ర కీలకమన్నారు. రత్నాలు, ఆభరణాల పరిశ్రమ వినియోగం, ఎగు మతి రెండింటిలోను కీలకపాత్ర పోషిస్తుంద న్నారు. హైదరాబాద్ ఫెయిర్ జ్యువెలరీ పెరల్ అండ్ జెమ్ ఫెయిర్ వంటి ఈవెంట్‌ల రంగంలో భారతదేశం యొక్క నైపుణ్యాన్ని బహిర్గతం చేసే దిశగా ముందంజలో ఉన్నట్లు చెప్పారు. 2030 నాటికి 75 యుఎస్‌డీ బిలియన్ల (రూ. 6.2 లక్షల కోట్లు) రత్నాలు, ఆభరణాల ఎగుమతి లక్ష్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 350 మంది ఎగ్జిబిటరు, 750కి పైగా బ్రాండ్‌లను ప్రదర్శించడం జరిగింది. 2 లక్షలకు పైగా సరికొత్త డిజైన్‌లు 8 వేల మంది వాణిజ్య కొనుగోలుదారులను ఆకర్శించనున్నా యన్నారు.

రక్షణ కల్పించాలి

చర్లపల్లి, జూన్ 7 : మీర్‌పేట హెచ్‌బీకాలనీ చైతన్యనగర్ డబుల్ బెడ్రూమ్ కాలనీవాసులకు అధికా రులు రక్షణ కల్పించాలని పలు వురు లబ్ధిదారులు కోరుతున్నారు. చైతన్యనగర్‌లో ప్రభుత్వం అందజే సిన పట్టాలకు బదులుగా కొందరు ప్రైవేట్ వ్యక్తులు కాలనీల్లోకి వచ్చి డబుల్ బెడ్రూమ్ వాసులను భయ భ్రాంతులకు గురి చేసి ఇండ్లను స్వాధీనం చేసుకుంటున్నారని, ఈ విషయమై అడిగితే భౌతిక దాడు లకు దిగుతున్నారని పేర్కొంటు న్నారు. శుక్రవారం ఆరవ బ్లాక్‌లో ప్రైవేట్ వ్యక్తులు చొరబడి ఇండ్లకు తాళాలు వేయడంతో అడిగిన వారిపై దాడి చేయడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయని, ఈ విష యాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశా మన్నారు. గత ప్రభుత్వం కేటా యించిన ఇండ్లల్లోకి ప్రైవేట్ వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.


దశదినకర్మ
కీ॥శే॥ శ్రీమతి ఇబ్రాం నర్సమ్మ గారు
మరణం : 31-05-2024
అందరి గుండెల్లో చెరగని ముద్రవేసి, మంచికి మారుపేరుగా నిలిచి, మా ఉన్నతికి ఆహర్నిశలు పాటుపడి మమ్ములను దుఖ: సాగరంలో ముంచి, తిరిగిరానిలోకాలకు చేరినారు. మీ జ్ఞాపకాలే ఊపిరిగా మీ వశయాలే అలంబనలుగా ఎల్లప్పుడూ మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీరు లేనిలోటు ఎన్నటికీ తీరదు.
తేది. 08-06-2024 శనివారం రోజున దశదిన కర్మ జరుపబడును.
కావున తామెల్లరు విచ్చేసి, మా తల్లి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన...
కార్యస్థలం : YBR గార్డెన్స్, బాలాపూర్.
సహపంక్తి భోజనం : మధ్యాహ్నం 12-30 గం. లకు
కుమారులు - కోడళ్ళు :
ఇబ్రాం బాలయ్య-బాలమణి,
కీ॥శే॥ ఇబ్రాం పిల్లయ్య-శంకరమ్మ
కీ॥శే॥ ఇబ్రాం మైసయ్య-మాధవి,
ఇబ్రాం శేఖర్-కరుణరేఖ
(డిప్యూటి మేయర్-బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్)
ఇబ్రాం మహేందర్-మాలతి
బాధాతప్త హృదయాలతో..
భర్త : కీ॥శే॥ ఇబ్రాం లింగయ్య
కుమార్తెలు - అల్లుళ్ళు :
దుర్గగాంధీ బాలమ్మ-కీ॥శే॥ దండ్రయ్య
కనకమ్మ రిష్టమ్మ-ముత్యాలు
మనుమలు, మనుమరాండ్లు, ముని మనుమలు, ముని మనుమరాండ్లు,
మరియు ఇబ్రాం కుటుంబ సభ